కాంగ్రెస్‌కు ఓట్లేసిన ప్రజల్లో పునరాలోచన

చింతకాని, ఏప్రిల్ 2: ''కాంగ్రెస్ వంద రోజుల పాలనలో అన్నీ వైఫల్యాలే. ఆ పార్టీకి ఓట్లేసిన ప్రజలు.. ఇవన్నీ చూస్తూ, పునరాలోచనలో పడ్డారు'' అని, బీఆర్ఎస్ నేతలైన ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. బీఆర్ఎస్ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం ప్రోద్దుటూరు గ్రామంలో జరిగింది. వారు మాట్లాడుతూ.. అబద్ధపు, అసాధ్యపు హామీలతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మాయచేసి అధికారంలోకి వచ్చిందని, కేవలం 100 రోజుల్లోనే చేతులెత్తేసిందని అన్నారు. ''కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హమీలే మనకు శ్రీరామరక్ష.'' అని, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు అన్నారు. పదేళ్ళలో లేని కరువు 100 రోజుల్లోనే వచ్చిందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. పాలేరులో నీరు అడుగంటడానికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని విమర్శించారు.

మాట్లాడుతున్న తాతా మధు

ఖమ్మం ఎంపీగా నామా నాగేశ్వరరావును భారీ మెజార్టీతో గెలిపిద్దామని ఎమ్మెల్సీ తాతా మధు పిలుపునిచ్చారు. జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, పార్టీ నాయకులు పెంట్యాల పుల్లయ్య, తిరుపతి కిషోర్, గడ్డం శ్రీనివాసరావు, మంకెన రమేష్, వేముల నర్సయ్య, నూతలపాటి వెంకటేశ్వర్లు, పఠాన్ షబ్బీర్ ఖాన్, బోగ్గారపు రాంబాబు, బండి రామారావు, తిరుపతి కొండలు, తుడుం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సమావేశంలో నేతలు నామా, వద్దిరాజు, తాతా

మాట్లాడుతున్న నామా నాగేశ్వరరావు

బచ్చోడు విద్యార్థికి 'నవోదయ' సీటు

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 2: పాలేరులోని నవోదయ విద్యాలయ ఆరోతరగతిలో ప్రవేశానికి మండలంలోని బచ్చోడుకు చెందిన అంగిరేకుల రాఘవ ఎంపికయ్యాడు. మండలంలోని దమ్మాయిగూడెంలోగల ప్రవేట్ పాఠశాలలో ఇతడు చదువుతున్నాడు. రాఘవను తల్లిదండ్రులు, బంధువులు, గ్రామ పెద్దలు అభినందించారు.

నవోదయ ప్రవేశ పరీక్షలో బాలాజీ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

సత్తుపల్లి, ఏప్రిల్ 2: ఆదివారం ప్రకటించిన నవోదయ ఫలితాల్లో పట్టణంలోని బాలాజీ హైస్కూల్‌కు చెందిన 11 మంది విద్యార్థులు సీట్లు సాధించారని కరస్పాండెంట్ వలసాల బాలాజీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులను ఎంఈవో దామోదర ప్రసాద్, హెచ్ఎం కొదమసింహం నరేంద్రకుమార్, సత్తిరెడ్డి, ఖమ్మంపాటి స్వరూప, శిరీష, సీహెచ్ కిరణ్‌కుమార్ అభినందించారు.

జడ్పీ చైర్మన్ పరామర్శ

మధిర, ఏప్రిల్ 2: పట్టణంలోని బాధిత కుటుంబాలను జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు మంగళవారం పరామర్శించారు. సిద్ధారెడ్డి బజార్‌లో రెంటపల్లి కోటయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. బీఆర్ఎస్ నాయకుడు కుంచం కృష్ణారావును పరామర్శించారు. ఆయన తల్లి ఇటీవల మృతిచెందారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు కనుమూరి వెంకటేశ్వరరావు, కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అప్పారావు, నాయకులు నాగులవంచ రామారావు, వేముల శ్రీనివాసరావు, వేల్పుల శివ తదితరులు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తలకు పీహెచ్‌సీలో సౌకర్యాలు కల్పించాలి

కారేపల్లి,ఏప్రిల్ 2: స్థానిక పీహెచ్‌సీలో పనిచేస్తున్న ఆశ కార్యకర్తలకు కనీస సౌకర్యాలు కల్పించాలని సీఐటీయూ నాయకుడు కే నరేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పీహెచ్‌సీలో జరిగిన ఆశావర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఆశ కార్యకర్తలకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని వైద్యాధికారులకు అందజేశారు.

11, 14 తేదీల్లో మహనీయుల జయంతి ఉత్సవాలు

ఖమ్మం సిటీ, ఏప్రిల్ 2: మహాత్మా జ్యోతిబాపూలే, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఈ నెల 11, 14 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజాసంఘాల ఉమ్మడి జిల్లా కన్వీనర్ దాసరి రాజశేఖర్ తెలిపారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్సవాల నిర్వహణకు గాను పూలే, అంబేద్కర్ అధ్యయన కమిటీ, గౌడ, విశ్వబ్రాహ్మణ, ముదిరాజ్, గంగపుత్ర, ఎస్సీ, ఎస్టీ, బీసీ, కుల ప్రజాసంఘాలతో ఈ నెల 5న పూర్తిస్థాయి కమిటీని ఖమ్మంలో ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. వివిధ సంఘాల నాయకులు పెల్లూరి విజయ్‌కుమార్, పెరుగు వెంకటరమణ యాదవ్, చేకూరి చైతన్య, కొత్త రాంబాబు, రంజిత్‌నాయక్, రెడ్డిబోయిన వరలక్ష్మి, కృష్ణవేణి, గోవిందమ్మ, వీరమల్ల ఊర్మిల, రాంబాబు, హనుమంతరావు, వెంకటరామయ్య, ప్రవీణ్, వంశీ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

పేరు మార్పు

ఏలూరు జిల్లా, కుక్కునూరు మండలం, కోమటిగూడెం గ్రామం చెందిన **కూరాకుల చిన్న భద్రం** S/o. రాజుర్తుం, అను నేను నా యొక్క పేరును ఎల్.ఐ.సి. భద్రాచలం బ్రాంచి నందు పాలసీ నెం. 687274126 ప్రకారం **కూరాకుల సుందర్ రావు @** కూరాకుల చిన్న భద్రం గా ది.02-04-2024 న నోటరీ లాయర్ నర్మద భద్రాచలం గారి వద్ద పేరు మార్పు కొరకు నోటరీ చేయించడం జరిగినది. పై రెండు పేర్లను ఒకే పేరుగా పరిగణించగలరని మరియు పేరు మార్పుపై ఏలాంటి ఫిర్యాదులు అందిన దానికి నేనే బాధ్యత వహిస్తానని తెలియజేయుచున్నాను.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఏజెంట్ల సమక్షంలోనే మాక్ పోలింగ్ జరపాలి

- పోలింగ్ రోజు నిర్వహించే విధుల పట్ల అవగాహన ఉండాలి
- ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణలో కలెక్టర్

మామిళ్లగూడెం, ఏప్రిల్ 2: పోలింగ్ రోజున చేపట్టాల్సిన విధులు, బాధ్యతలపై ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పూర్తి అవగాహన ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ పేర్కొన్నారు. 'పోలింగ్ విధులు – బాధ్యతలు'పై ఖమ్మంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ కళాశాలల్లో ఆయా నియోజకవర్గాల పీవో, ఏపీవోలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. పోలింగ్ రోజున నిర్వహించే విధుల పట్ల, ఈవీఎం యంత్రాల పట్ల పూర్తి అవగాహన పొందాలని సూచించారు. పోలింగ్ ఏజెంట్లకు సీక్రెసీ ఓటింగ్, పోలింగ్ నియమాల గురించి వివరించాలని, పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ నిర్వహించే విధానంపై వారికి అవగాహన కల్పించాలని, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలోనే మాక్ పోలింగ్ జరపాలని, మాక్ పోలింగ్‌లో 50కి తక్కువ కాకుండా ఓట్లు వేయాలని, రిజల్ట్ చూసిన తర్వాత ఈవీఎం యంత్రాన్ని క్లియర్ చేయాలని, అనంతరం అసలైన పోలింగ్‌కు సన్నద్ధం కావాలని సూచించారు. బ్యాలెట్,

మాట్లాడుతున్న కలెక్టర్ వీపీ గౌతమ్

కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లను పోలింగ్ కేంద్రాల్లో అమర్చడంపై అవగాహన ఉండాలన్నారు. హ్యాండ్‌బుక్‌లోని ప్రతి అంశాన్నీ తెలుసుకొని ఉండాలని, అందులో సూచించిన విధంగా మొత్తం పోలింగ్ సామగ్రిని సేకరించుకోవాలని సూచించారు. గత ఎన్నికల అనుభవాల దృష్ట్యా ఏవైనా పొరపాట్లు ఉంటే సరిదిద్దుకోవాలని, ఎన్నికల నిర్వహణను వందశాతం విజయవంతం చేయాలని సూచించారు. తరువాత, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈవీఎం యంత్రాలతో హాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చారు. అనంతరం, శిక్షణ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. జిల్లా అధికారులు ఆదర్శ్ సురభి, సత్యప్రసాద్, మధుసూదన్‌నాయక్, సిద్ధార్థ విక్రమ్‌సింగ్, గణేశ్, శ్రీరామ్, మదన్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యం వల్లే చంద్రాయపాలెం ఘటన

సత్తుపల్లి, ఏప్రిల్ 2: చంద్రాయపాలెం భూ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వ వైఫల్యం వల్లే పోలీసులపై దాడి జరిగిందని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని నీలం రామచంద్రయ్య భవనంలో విలేకరులతో మాట్లాడారు. పోలీసులపై దాడి ఘటన ఏకపక్షంగా జరగలేదని సీఐ ఓ గిరిజన యువకుని వద్ద ఉన్న సెల్‌ఫోన్ లాక్కుని అరెస్టు చేసే ప్రయత్నం చేయడం వల్లే పోలీసుల పట్ల అనుమానం రావడంతో దాడికి ప్రయత్నించినట్లు గిరిజనులు తమకు చెప్పారన్నారు. ఘటనను సాకుగా చూపి గ్రామాల్లో పోలీసులు దౌర్జన్యం చేసి ఆదివాసీలను చిత్రహింసలకు గురిచేసి జైళ్లలో నిర్బంధించడం అన్యాయమన్నారు. సమావేశంలో నాయకులు గంటా శ్రీనివాసరావు, అమర్లపూడి శరత్, కొర్సా వెంకటేశ్, నడికుదురు భాస్కర్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి

సత్తుపల్లి, ఏప్రిల్ 2: సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు పేషెంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బందికి జీవోనెంబరు 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఏరియా ఆసుపత్రిని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గాదె లక్ష్మీనారాయణతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు నెలకు రూ.12వేలు చెల్లించాల్సి ఉన్నా రూ.10,500 మాత్రమే చెల్లిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, జీతం ఆరు నెలలుగా కాంట్రాక్టర్ చెల్లించడంలేదన్నారు. రాష్ట్రంలోని కార్మికులకు రూ.15వేల వేతనం ఇవ్వాలని, అందులో పీఎఫ్, ఈఎస్ఐ కటింగ్స్ రూ.3వేలు పోగా మిగిలిన రూ.12వేలు చేతికి ఇవ్వాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు నిమ్మటూరి రామకృష్ణ, తడికమళ్ల యోబు, దామాల దయాకర్, యశోద, శ్రీనివాస్, రవి, కుమారి, మరియమ్మ, వెంకటరమణ, పద్మ, ఖాసీంబీ, కృష్ణవేణి పాల్గొన్నారు.

చైతన్య టెక్నో స్కూల్‌లో ఒలింపియాడ్ అవార్డుల ప్రదానోత్సవం

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 2: పట్టణంలోని గుడిపాడు రోడ్‌లోని చైతన్య టెక్నో స్కూల్ ఐఎన్‌టీఎస్‌వో ఆధ్వర్యంలో నిర్వహించిన ఒలంపియాడ్‌లో రెండోవ దశ పరీక్షల్లో ర్యాంకులు సాధించారని సాధించిన విద్యార్థులకు మంగళవారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి 2, 4, 5 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు, పరీక్షకు హాజరైన 90 మందికి ప్రత్యేక బహుమతులు, గోల్డ్‌మెడల్స్ సాధించిన 60 మందికి బహుమతులను మోటారువెహికల్ ఇన్‌స్పెక్టర్ యోగేశ్వర్‌సింగ్, కిష్టారం ఓసీ పీవో నర్సింహారావు, విద్యాభారతి, నవభారత్ విద్యాసంస్థల చైర్మన్ గాదె నర్సింహారెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వై మురళీకృష్ణ, డైరెక్టర్లు సుజాత, రాకేశ్, ఎం రవికుమార్, ఏసుబాబు, ఉష, రాధ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్లూరుగూడెంలో పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలి

సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 2: వేంసూరు మండలం కల్లూరుగూడెంలోనే పామాయిల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని మండలానికి చెందిన పామాయిల్ రైతులు మంగళవారం సత్తుపల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మట్టా రాగమయిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో సుమారు 2వేల మంది పామాయిల్ రైతులు ఉన్నారన్నారు. ప్రయాణ సౌకర్యార్థం, పామాయిల్ రైతుల అభివృద్ధి కోసం నూతన పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు విషయాన్ని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఏర్పాటుకు కృషిచేస్తామని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు మట్టా దయానంద్, రైతులు పాల్గొన్నారు.

ఇలా అనిపిస్తున్నదా..? ఇవి తీసుకోండి..!

మధిర రూరల్, ఏప్రిల్ 2: 'మీకు శారీరకంగా ఇబ్బంది అనిపిస్తున్నదా..? ఆకస్మాత్తుగా జ్వరం రావడం, విపరీతమైన తల నొప్పి, అధిక చమట, దాహం, కండరాల నొప్పులు, బలహీనత.. ఈ లక్షణాలన్నీ గానీ, వీటిలో కొన్నిగానీ మీలో ఉన్నట్లయితే.. మీకు వడదెబ్బ సోకిందని అర్థం చేసుకోవాలి' అని, మండలంలోని మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హెచ్.వీరబాబు చెప్పారు. ఆయన మంగళవారం ఆశా కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. వడదెబ్బ లక్షణాలను వివరించారు. వడదెబ్బ సోకినా, సోకకపోయనా సరే.. మంచినీళ్లు, మజ్జిగ, నిమ్మకాయ నీళ్లు, పుచ్చకాయలు, తాజా పండ్లు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓఆర్ఎస్ తీసుకోవడం మంచిదని చెప్పారు. శరీరంలోని అధిక ఉష్ణోగ్రతతో వాటిల్లే ప్రాణ హాని నుంచి ఇది కాపాడుతుందని వివరించారు. వైద్యారోగ్య సిబ్బంది శరత్‌బాబు, భాస్కర్‌రావు, సుభాషిణి, ప్రదీప్, కిరణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

'ఆదర్శ' ఆసుపత్రిలో ట్రైనీ ఐపీఎస్ సోదాలు

ఖమ్మం సిటీ, ఏప్రిల్ 2: ఇటీవల గర్భస్థ లింగ నిర్ధారణ చేయడంతో పాటు భ్రూణ హత్యలకు పాల్పడుతూ పోలీసు, వైద్యారోగ్యశాఖల యంత్రాంగానికి పట్టుబడిన ఖమ్మం ఆదర్శ ఆసుపత్రిలో మంగళవారం ట్రైనీ ఐపీఎస్ మౌనిక మరోసారి సోదాలు నిర్వహించారు. కేసు విచారణలో భాగంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సైదులుతో కలిసి సీలును తొలగించి లోపలి విభాగాలను తనిఖీ చేశారు. ఆ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆసుపత్రిలో ఏవైనా రికార్డులు మిగిలిపోయాయా? అని వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. నగరంలో ఇటువంటి ఆసుపత్రులు ఇంకా ఉన్నాయా? అని ప్రశ్నించారు. అలాంటివి ఉన్నట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని వైద్యాధికారులు సమాధానమిచ్చారు. బుధవారం ఉదయం 11 గంటలకు ఖమ్మం రూరల్ పోలీసు స్టేషన్ వద్దకు రావాలని ఆదర్శ ఆసుపత్రి నిర్వాహకులను ట్రైనీ ఐపీఎస్ ఆదేశించారు. అనంతరం సీలు వేసి

రికార్డులు పరిశీలిస్తున్న ట్రైనీ ఐపీఎస్ మౌనిక

అక్కడి నుంచి వెళ్లిపోయారు. అంతకు ముందు పాత డీఆర్‌డీవో కార్యాలయం సమీపంలో ఎటువంటి అనుమతులు లేకుండా కొనసాగుతున్న ఆర్‌జేఆర్ హెర్బల్ దుకాణాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సైదులు సీజ్ చేశారు.

దళిత బహుజన విప్లవ వీరుడు పాపన్నగౌడ్

ఖమ్మం వ్యవసాయం/ఖమ్మం, ఏప్రిల్ 2: దళిత బహుజన విప్లవ వీరుడు బహుజన రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ. డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం అన్నారు. మంగళవారం సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి పురస్కరించుకొని నగరంలోని లకారం ట్యాంక్ బాండ్ వద్ద గల పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి మాట్లాడారు. సమాజంలోని బహుజనులందరికీ రాజ్యాధికారం కోసం పోరాడిన గొప్ప నాయకుడు పాపన్నగౌడ్ అన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమరగాని వెంకటేశ్వర్లు, సంపెట వెంకటేశ్వర్లు గౌడ్, వడ్డెబోయిన నర్సింహరావు, ప్రముఖ ఆర్థోపిక్ వైద్యుడు బొల్లికొండ శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాస్, బీసీ నాయకులు పగడాల నాగరాజు

పాపన్న గౌడ్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ బాలసాని, అమరగాని, కూరాకుల నాగభూషణం

యాదవ్, మేకల సుగుణారావు, బిచ్చాల తిరుమలరావు షేక్ షకీన, కత్తి నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

'సన్నాగపూలు' పుస్తకావిష్కరణ

ఖమ్మం, ఏప్రిల్ 2: బాలసాహిత్య వేదిక కన్వీనర్ కొంద్రు బ్రహ్మం సంపాదకత్వంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్నెస్సీ కాలనీ బాల బాలికలచే రాయబడిన కథల సంకల్పనం 'పన్నాగపూలు' పుస్తకాన్ని డీఈవో సోమశేఖర శర్మ మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 39మంది బాలబాలికలు కలిసి కథలు రాయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం శంకర్‌రావు, బాలసాహితివెత్త కన్నెగంటి వెంకటయ్య, సాహితి వెత్తలు కే కృష్ణయ్య, శ్రీనివాస్, షఫీ, సుజాత, వెంకటేశ్వర్లు, నయీంపాషా, సంద్యా, తిరుపతమ్మ, అలీ, శ్రీరామూర్తి, జయపాల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మిర్యాలగూడెం నాటకోత్సవంలో మధిర కళాకారులు

మధిర, ఏప్రిల్ 2: మిర్యాలగూడెంలోని కేసీఆర్ మినీ రవీంద్రభారతి థియేటర్‌లో నాటకోత్సవాలు జరిగాయి. ఖమ్మం జిల్లా కల్చరల్ అసోసియేషన్ కళాకారులు మంగళవారం 'విశ్వామిత్ర విజయం' నాటకాన్ని ప్రదర్శించారు. పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రదర్శనలో వేటూరి హరినాథబాబు, కురిచేటి సత్యనారాయణ, పాకాలపాటి రోశయ్య చౌదరి, చావలి రామరాజు, శీల వెంకటనారాయణరెడ్డి, రవీంద్రబాబు నటించారు. హెచ్‌వీఎల్ ప్రసాద్ రచించిన ఈ నాటకానికి తాటికొండ నరసింహారావు దర్శకత్వం వహించారు.

నేటి నుంచి టెన్త్ స్పాట్

ఖమ్మం ఎడ్యుకేషన్,ఏప్రిల్ 2: పదో తరగతి మూల్యాంకనం ప్రక్రియ నగరంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో బుధవారం నుంచి ప్రారంభం కానుంది. వాల్యుయేషన్ చేసేందుకు తరగతి గదుల్లో వెలుతురు కోసం ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్లు, కూలర్లు ఏర్పాటు చేశారు. స్పాట్ కోసం నియమించిన ఉపాధ్యాయులు రిపోర్ట్ చేసే ప్రాంతంలో టెంట్లను ఏర్పాటు చేస్తున్నారు. మంగళవారం డీఈ వో సోమశేఖరశర్మ, పరీక్షల విభాగం అధికారులు దానా, జీఎస్ ప్రసాద్ పరిశీలించారు. ఉద్యోగ విరమణకు దగ్గరగా ఉన్నవారిని, ముస్లిం ఉపాధ్యాయులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వాల్యుయేషన్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు డీఈవోకు వినతిపత్రం అందజేశారు.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న డీఈవో

పలు కుటుంబాలకు సండ్ర పరామర్శ

సత్తుపల్లి, ఏప్రిల్ 2: మండలంలోని రామానగరం గ్రామానికి చెందిన దండు చెన్నారావు ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మంగళవారం ఆయన నివాసానికి వెళ్లి చెన్నారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. దమ్మపేట మండలం నాగుపల్లికి చెందిన పొన్నగంటి సూర్యనారాయణ ఇటీవల మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు యాగంటి శ్రీనివాసరావు, కూసంపూడి రామారావు, దొడ్డా శంకర్‌రావు, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, మోటపోతుల నాగేశ్వరరావు, నాగబత్తిన చంటి, పిల్లి నాగేశ్వరరావు, సురేశ్ ఉన్నారు.

దండు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

వేంసూరు, ఏప్రిల్ 2: మండలంలోని కుంచపర్తి, చౌడవరం, బీమవరం, అడసర్లపాడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఏపీఎం శ్రీనివాస్ ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చెన్నారావు, భాస్కర్, ఎ ప్రసాదరావు, సత్తిబాబు, కే మణి, రైతులు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలను కలిసిన రైతులు

వేంసూరు, ఏప్రిల్ 2: మండలంలోని కల్లూరుగూడెంలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గండుగులపల్లిలోని ఆయన నివాసంలో మంగళవారం వేంసూరు మండలానికి చెందిన పామాయిల్ రైతులు కలిసి విన్నవించారు. తుమ్మలను కలిసిన వారిలో బండి గురునాథరెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, రాచూరి గంగరాజు, మామిళ్లపల్లి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

పాఠశాలకు మైక్‌సెట్ వితరణ

వైరారూరల్, ఏప్రిల్ 2: మండలంలోని ఖానాపురం ప్రాథమికోన్నత పాఠశాలకు వైరాకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రీనివాసరెడ్డి హెచ్ఎం గంజినబోయిన రామకృష్ణకు మైక్‌సెట్‌ను మంగళవారం అందజేశారు.

పేద విద్యార్థులకు నూతన దుస్తులు పంపిణీ

వైరారూరల్, ఏప్రిల్ 2: మండలంలోని పాలడుగు, గొల్లెనపాడు గ్రామాల్లోని జీఎస్ఎస్ డేకేర్ సెంటర్లలోని నిరుపేద విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ సమకూర్చిన దుస్తులను పంచాయతీ కార్యదర్శి గరికపాటి కుమార్, విశ్రాంత ఉపాధ్యాయుడు వనమా చిన్న సత్యనారాయణ మంగళవారం అందజేశారు.

డంపింగ్‌యార్డ్‌ను ఎత్తివేయాలి

వైరాటౌన్, ఏప్రిల్ 2: మండలంలోని పినపాక బ్రిడ్జి కింది నుంచి డంపింగ్ యార్డు ఎత్తివేయాలని, రోడ్డు అక్రమాలు తొలగించాలని, మధ్యలో ఆపిన సీసీ రోడ్లు పూర్తి చేయాలని కోరుతూ గండగలపాడు సీపీఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో మంగళవారం వైరా మున్సిపాలిటీ కమిషనర్ వేణుకి వినతిపత్రం అందజేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొంతు రాంబాబు, సుంకర సుధాకర్, మల్లెంపాటి రామారావు, గుమ్మా నర్సింహారావు, ఇమ్మడి సుధీర్, సంక్రాంతి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఆర్టీసీ ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ

సత్తుపల్లి, ఏప్రిల్ 2: సత్తుపల్లి ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో కల్లూరు బస్టాండ్‌లో ప్రయాణికుల కోసం మంగళవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని డీఎం రాజ్యలక్ష్మి, ఎస్సై షాకీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్తుపల్లి డిపో పరిధిలో కల్లూరు బస్టాండ్‌లో రెండేళ్లుగా ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనంద్‌రావు, కార్గో ఎగ్జిక్యూటివ్ ఎస్‌కే మునీర్‌పాషా, సేఫ్టీ డ్రైవర్ రెడ్డి, ట్రాఫిక్ గైడ్ వెంకటేశ్, ప్రయాణీకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు వ్యూహిత ఎంపిక

ఖమ్మం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 2: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మధ్యప్రదేశ్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు నగరంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలకు చెందిన 5వ తరగతి విద్యార్థిని వ్యూహిత ఎంపికైందని ప్రిన్సిపాల్ నక్షత్ర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొని ప్రతిభ కనబర్చ